# వికారాబాద్ ఎస్పీ కార్యాలయంలో వారంలో రెండు రోజులు 'ప్రజావాణి' కార్యక్రమం

## - జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 04(ప్రజా జ్యోతి): జిల్లా ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే వారంలో అన్ని రోజులలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా్ కలవవచ్చు, ఫిర్యాదు చేయవచ్చు. పెండింగ్‌లో ఉన్న అడ్వార్స్ పిటిషన్లను పరిష్కరించడంపై జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా దృష్టి సారించినారు. కావున పెండింగ్, అడ్వార్స్ ఫిర్యాదు

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

శుక్రవారం 5, డిసెంబర్ 2025 | www.prajajyothinews.com | పేజీలు :10




# అనుముల రేవంత్ రెడ్డి కాదు..
# అవినీతి అనకొండ...

## - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 4(ప్రజా జ్యోతి) హైదరాబాద్ నగరంలోని పారిశ్రామికవాడల్లో ఉన్న 5 లక్షల కోట్ల రూపాయల విలువైన భూములను దోచుకునే హిల్టప్ కుట్ర మీద పోరుబాట చేస్తూ ఈరోజు బిఆర్ఎస్ చేపట్టిన పోరుబాట కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరవ్వగా, కేటీఆర్ తో పాటుగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ , ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు , సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి , పార్లమెంటరీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నిర్ణయాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియా ముఖంగా సీఎం రేవంత్ రెడ్డి తీరుపై మీడియా ముఖంగా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం హిల్టప్ (హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫార్మేషన్ పాలసీ) పేరుతో 5 లక్షల కోట్ల రూపాయల భారీ భూ కుంభకోణానికి పాల్పడుతోంది. వివరాలు 7లో..



# పారిశ్రామిక భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర

హిల్ట్ చట్టంతో వేలాదిమంది
కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం
బిజెపి నాయకులకు చిత్తశుద్ధి
ఉంటే జీవో 27ను అడ్డుకోవాలి
మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
రాజేంద్రనగర్ కాటేదాన్ పారిశ్రామిక వాడలో
పర్యటించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,
స్వామి గౌడ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, కార్తీక్ రెడ్డి

వివరాలు 3లో..

# దివ్యాంగుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం
- ఉచిత కంటి పరీక్ష ఉచిత వైద్య శిబిరం
- పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, 5 వికలాంగుల సంఘాలకు 28 లక్షల చెక్కుల పంపిణీ

వివరాలు 3లో..



# సర్పంచ్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

-అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి
-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



వివరాలు4లో..

# సోషల్ మీడియాపై పోలీసుల ప్రత్యేక నిఘా

తలకొండపల్లి, డిసెంబరు 04 (ప్రజాజ్యోతి):సామాజిక మాధ్యమాల్లో విద్వేషా లు ,రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తలకొండపల్లి ఎస్ఐ ఏ.శ్రీకాంత్ అన్నారు. వివరాలు5లో..



## సర్పంచ్ గా గెలిపిస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...



**శంకర్ పల్లి, డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి )** శంకర్పల్లి మండల పరిధిలోని మాసాని గూడ గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని మాసానిగూడ మాజీ సర్పంచ్ ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి సంజీవ్ మనీలా సత్తయ్య తెలిపారు. సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసి గడపగడపకి వెళ్లి సర్పంచ్ అభ్యర్థిగా తనను బలపరచాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గతంలో సర్పంచ్ గా పనిచేసిన అనుభవం ఉందని ఆ అనుభవం ద్వారా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారికి పూర్తిగా అండగా ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ప్రస్తుతం ప్రజలకు అవసరమైన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలోని ప్రజలు వృద్ధులు మహిళలు తనకు పూర్తి సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. మాసాని గూడా తో పాటు గ్రామానికి అనుబంధ గ్రామాలైన మంచర్ల గూడ, కచ్చిరెడ్డి గూడ గ్రామాలలో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రచారంలో భాగంగా గ్రామస్తులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గురుదత్త జయంతి



**మేడ్చల్, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి):** శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి ఉత్సవాలను జిహెచ్ఎంసి మేడ్చల్ డివిజన్లోని సంతోషి మాత ఆలయ ఆవరణలో ఉన్నటువంటి దత్తాత్రేయ స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం దత్తాత్రేయ స్వామి జయంతిని పురస్కరించుకొని స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలను పలువురు దత్తాత్రేయ స్వామి భక్తబృందం నిర్వహించారు. పూజ, అభిషేక కార్యక్రమాల అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. పలువురు ప్రముఖులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని దత్తాత్రేయ స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో శ్రీ పాద వల్లభ ట్రస్ట్ చైర్మన్ తాళ్ళపల్లి రమేష్ గుప్తా, మేడ్చల్ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్, కాంగ్రెస్ నాయకుడు పానుగంటి మహేష్, శ్రీపాద వల్లభ ట్రస్టు సభ్యులు నరసింహులు పటేల్, శేఖర్ పటేల్, నర్సింగ్ రావు, తాళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా, ఓంకార్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు..

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జంపన ప్రతాప్





**బోయిన్ పల్లి, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ ఆరో వార్డు సీతారాంపురం లోని శివ పంచాయతన వీరాంజనేయ ఆలయంలో గురువారం పౌర్ణమి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. అనంతరం దాతలు సాంబమూర్తి, రాధా మహాలక్ష్మి సహకారంతో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదానం ప్రారంభించి పాల్గొన్నారు. ప్రతి పౌర్ణమికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్షుడు సాయి బాబా యాదవ్ తెలిపారు. సుమారు 500 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు విజయ్ కుమార్, ప్రకాశ్, సత్యనారాయణ, చంద్రమౌళి, సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారుల పనితీరుపై సర్వే ప్రారంభం

### - పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు



యూత్ ఫర్ యాంటీ కరప్షన్ నిర్వహణ ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వ అధికారుల పనితీరుపై, అవినీతి నిర్మూలనపై సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సర్వే పోస్టర్ ను ఎర్రమంజిల్ %ూజ% కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, రిటైర్డ్ అధికారి అశోక్ కుమార్, సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ అవినీతి ప్రశ్నించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అందులో భాగంగానే మన సేవకులుగా పనిచేయాల్సిన అధికారులు పనితీరు, మనకోసం పనిచేసే ప్రభుత్వ అధికారుల పనితీరుపై సర్వే నిర్వహిస్తున్నాం. దీనివల్ల అవినీతి ఏలా ఉంది. ప్రభుత్వాలు, అధికారులు ఏలా పనిచేస్తారో తెలిసిపోతుందన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో సర్వే నిర్వహిస్తున్నామని, మా వాలంటీర్లు ప్రతి నియోజకవర్గం వెళతారన్నారు. సర్వే ఆన్ లైన్, ఆఫ్ లైన్ రెండు విధాలుగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సర్వేలో పాల్గొని తమ అభిప్రాయం వ్యక్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు డా. స్రవంతి, గీతా, స్వప్న, జీవన, జిహెచ్ఎంసీ అధ్యక్షుడు కొన్నె దేవేందర్, వంశీ కృష్ణ, ఎల్. రాజేశ్, నర్సింగం, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దత్త జయంతి వేడుకలు

### -కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ లోగల నేతాజీనగర్ లో శ్రీశ్రీశ్రీ దత్త జయంతి ని పురస్కరించుకుని శ్రీసాయి బృందావన క్షేత్రంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దత్త జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్. ఆలయ పండితులు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని, రాగం అనిరుధ్ యాదవ్ ని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కార్పొరేటర్ సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బాబా వారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం దత్తాత్రేయ జయంతి వేడుకల్లో భాగంగా అభిషేకాలు, గణపతి, నవగ్రహ, రుద్ర హెూ మాలను నిర్వహించారు. రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దత్తాత్రేయుడు అత్రి మహర్షికి జన్మించి ముని బాలకుడు అనిపించినా దత్త మహర్షికి ఉన్న జ్ఞానం అపారమని, సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు అయినందు వల్ల గురువుగా భావిస్తామని అన్నారు. ప్రజలందరిపై ఆ గురుదత్త ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పండితులు రాఘవేంద్ర శర్మ, రాష్ట్ర యువజన నాయకులు రాగం అభిషేక్ యాదవ్, రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక సంఘ అధ్యక్షులు భేరి రాంచందర్ యాదవ్, స్వరూప, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# 6న ప్రముఖ సంఘ సేవకులు గుధవర్తి శ్యాంసుందర్ కు సన్మానం

**హైదరాబాద్, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ సంఘ సేవకులు గుధవార్తి శ్యాంసుందర్ కు జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానిస్తున్నట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ)రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 30 ఏళ్లుగా మురికివాడల ప్రజల సంక్షేమ అభివృద్ధి, నిరుపేద విద్యార్థులు, కళాశాల, స్కూల్ విద్యార్థులకు భోజన సదుపాయం, బ్రేక్ ఫాస్ట్ సంబంధించిన అవసరాలను తీర్చడానికి నిరంతరం కృషి చేస్తున్న శ్యాంసుందర్ సేవలను గుర్తించి జాతీయ రాజ్యాంగ దినోత్సవ ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల డిసెంబరు 6న ఉదయం 10 గంటలకు అబిడ్స్ లోని బొగ్గులకుంట తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో సన్మానిస్తున్నామని తెలిపారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ లోకాయుక్త జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి విచ్చేస్తారని, ప్రత్యేక అతిధులుగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యపల్లి నందా తోపాటు హైకోర్టు మాజీ న్యాయమూర్తులకు కూడా సన్మానిస్తారని తెలిపారు.



## గురు దత్త జయంతి పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో పూజలు

**బోయిన్ పల్లి, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి):** గురు దత్త జయంతి పురస్కరించుకొని కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు దత్త ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒకటవ వార్డు చిన్నతొకట్ట, బోయిన్ పల్లి పరిధిలోని దత్త ఆలయాలతో పాటు, మరేడు పల్లి 150వ డివిజన్లోని సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో రాజేశ్వర్ శర్మ , రమ్మోహన్, నాగరాజ్, మున్నా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్ ఆలయాలను సందర్శించి దైవదర్శనం చేసుకున్నారు.



# ఎమ్మెల్యే సహకారంతో పల్గుట్టను అభివృద్ధి చేస్తా

**-మున్సిపల్ అధ్యక్షుడు బి శ్రీనివాస్ గౌడ్**
**-సిసి రోడ్డు పనులు వీధిదీపాలను ప్రారంభించిన శ్రీనివాస్ గౌడ్**



**చేవెళ్ల డిసెంబర్ 04(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో పలుగుట్ట వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పల్గుట్ట వార్డులో రూ. 40 లక్షలతో సీసీ రోడ్డు పనులు, రూ. 5 లక్షలతో వీధి దీపాలను శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మున్సిపల్ వార్డులో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే కాలే యాదయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాల్గారి జనార్దన్ రెడ్డి సహకారంతో చేవెళ్ల మున్సిపల్ లో పల్గుట్ట వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. వార్డులోని ప్రతి కాలనీలో అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్డు, వీధి దీపాల పనులకు మరిన్ని నిధులు మంజూరు చేయించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. వార్డులో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యేతో దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. సీసీ రోడ్డుకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులంతా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ రామ్ రెడ్డి, వాసు దేవ్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్గారి కార్తీక్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు నడిపెల్లి నర్సింలు, నారాయణ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ లు బుల్కాపురం నరసింహారెడ్డి, గూడెపు రంగారెడ్డి, దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు పుల్లగుర్ల బుచ్చిరెడ్డి, మాల్గారి రవీందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కేశపల్లి శేఖర్ రెడ్డి, పందిరి రాఘవేందర్, నడిపెల్లి శ్రీశైలం, వెంకట్ రెడ్డి, గంగిడి మధుసూదన్ రెడ్డి, కేశపల్లి నర్సింహా రెడ్డి, కేశపల్లి చంద్రశేఖర్ రెడ్డి, బండారు బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర

**హిల్ట్ చట్టంతో వేలాదిమంది కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం**
**బిజెపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే జీవో 27ను అడ్డుకోవాలి**
**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**
**రాజేంద్రనగర్ కాటేదాన్ పారిశ్రామిక వాడలో పర్యటించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, స్వామి గౌడ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, కార్తీక్ రెడ్డి**





**రాజేంద్రనగర్, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి)** పారిశ్రామిక భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబట్టే కుట్ర జరుగుతుందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. హిల్ట్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ కాటేదాన్లోని పారిశ్రామిక వాడలో శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, నాయకులు కార్తీక్ రెడ్డి తో కలిసి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పర్యటించి కార్మికులను నేరుగా అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పారిశ్రామిక వాడకు కేటాయించిన భూములను తక్కువ ధరకే కార్పొరేట్ శక్తులకు మేలు చేరే విధంగా జీవో 27 తీసుకువచ్చి భూములను క్రమబద్ధీకరిస్తామని చెప్పడం దారుణం అన్నారు. కాటేదాన్ పారిశ్రామిక వాడలో మార్కెట్ వేలు ఎకరా 20 కోట్లు ఉండగా, రిజిస్ట్రేషన్ వ్యాలు నాలుగు కోట్లు ఉందని, ప్రభుత్వం చచ్చిన జీవో ప్రకారం 30 శాతం అంటే కోటి రూపాయలకే భూమిని ధారధతం చేయడానికి చూస్తుందన్నారు. ఈ జీవోతో భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా స్కాం తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కోట్ల భారీ స్కాం జరుగుతుందన్నారు. కాటేదాన్ పారిశ్రామికవాడలో కంపెనీలు తీసివేస్తే వేలాది మంది కార్మికుల రోడ్డున పడడం ఖాయమన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ భూములు ఉన్నాయి ఎక్కడ వేలంపాట వేయాలని సంకల్పంతోనే ముందుకు వెళ్తున్నారన్నారు. 22 పారిశ్రామిక వారిలో ఉన్న తొమ్మిది వేల ఎకరాల భూమిని వేలంపాట వేసేందుకు ముఖ్యమంత్రి ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. మీరు ఇష్టానుసారంగా భూముల వేలం వేస్తానంటే బిఆర్ఎస్ పార్టీ ఊరుకోదు అన్నారు. బిజెపి పార్టీకి నిజంగానే చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో ఇంత పెద్ద భారీ స్కాం జరుగుతున్న ఎందుకు నోరు మెదపరున్నారు. ఇప్పటికైనా బిజెపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 27న అడ్డుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**-రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం**
**-ఉచిత కంటి పరీక్ష ఉచిత వైద్య శిబిరం**
**-పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, 5 వికలాంగుల సంఘాలకు 28 లక్షల చెక్కుల పంపిణీ**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి)** దివ్యాంగుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో వికలాంగుల కొరకు ఉచిత కంటి పరీక్ష ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని, ఐదు వికలాంగుల సంఘాలకు 28 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగుల నుండి నేరుగా వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్య ఉన్న తాను అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులు తమ జీవనోపాధిని మెరుగుపరుచుకోవడానికి నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సహాయక పరికరాల పంపిణీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం సాధికారత కొరకు అత్యధిక ప్రాధాన్యతని ఇస్తుందన్నారు. వారిని సామాజిక జీవనంలో భాగం చేసేందుకు ప్రత్యేక చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది అన్నారు.
ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, డిపిఓ స్వాతి, స్థానిక నాయకులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదరణ పొందిన తారలు, దర్శకులు-25ను ప్రకటించిన ఐఎండిబి

**హైదరాబాద్, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి) :** సినిమాలు, టీవీ షోలు, సెలబ్రిటీల సమాచారానికి సంబంధించి ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన, ప్రామాణికమైన వేదిక ఐఎండిబి-2025 సంవత్సరానికి గాను అత్యంత ప్రజాదరణ పొందిన భారతీయ తారలు, దర్శకుల జాబితాను ప్రకటించింది. ఈ సందర్భంగా ఐఎండిబి ఇండియా హెడ్ యామిని పటోడియా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 25 కోట్లకు పైగా నెలవారీ సందర్శకుల 'పేజీ వీక్షణల' ఆధారంగా ఈ జాబితాను రూపొందించారు. ఐఎండిబి-25 అత్యంత ప్రజాదరణ పొందిన భారతీయ తారల జాబితాలో అహాన్ పాండే, అనీత్ పడ్డా, ఆమిర్ ఖాన్, ఇషాన్ ఖట్టర్, లక్ష్య, రష్మిక మందన్నా, కల్యాణి ప్రియదర్శన్, త్రిప్తి డిమ్రి, రుక్మిణి వసంత్, రిషబ్ శెట్టి ఉన్నారు. ఐఎండిబి-25లో అత్యంత ప్రజాదరణ పొందిన భారతీయ దర్శకుల జాబితాలో మోహిత్ సూరి, ఆర్యన్ ఖాన్, లోకేశ్ కనగరాజ్, అనురాగ్ కశ్యప్, పృథ్వీరాజ్ సుకుమారన్, ఆర్.ఎస్. ప్రసన్న, అనురాగ్ బసు, డోమినిక్ అరుణ్, లక్ష్మణ్ ఉటేకర్, నీరజ్ ఘేవాన్ ఉన్నారు.

# వీడియో జర్నలిస్ట్ దామోదర్ మృతదేహానికి కేటీఆర్ నివాళులు



**సికింద్రాబాద్ డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి ) :** గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసిన సీనియర్ వీడియో జర్నలిస్ట్ దామోదర్ మృతదేహానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా దామోదర్ కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కేటీఆర్ వెంట బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, క్రిశాంక్ తదితరులు ఉన్నారు. దామోదర్ మృతి చాలా బాధ కలిగించిందని, ఇలాంటి విషాద సమయంలో బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా వారి కుటుంబానికి అండగా ఉంటుందిని కేటీఆర్ భరోసా ఇచ్చారు. వారి కుటుంబం ధైర్యంగా ఉండాలని, పార్టీ తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన కుటుంబానికి కేటీర్ హామీ ఇచ్చారు.

# ఓయూలో తొలి సారిగా ప్రొఫెసర్ జి. రాం రెడ్డి జన్మదిన వేడుకలు




**సికింద్రాబాద్ డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి ):** సికింద్రాబాద్ ఓయూ పీజీఆర్ఆర్సీడీ చరిత్రలో కీలక ఘట్టంగా మొదటిసారిగా స్థాపక డైరెక్టర్ ప్రొఫెసర్ జి. రాం రెడ్డి గ జన్మదినాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొ. భట్రాచార్యులు, జాయింట్ డైరెక్టర్స్ డా. సోమేశ్వర్ పాల్, డా. . లోకేందర్ రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ నివేదిత సహా అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. ప్రొఫెసర్ జి. రాం రెడ్డి దూరవిద్యా రంగాన్ని కొత్త దిశగా తీసుకెళ్లిన దర్శనవేత్త అని, ఆయన సేవలు పీజీఆర్ఆర్సీడీ అభివృద్ధి పునాది అని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సిబ్బంది అందరూ కలిసి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కేక్ కట్ చేసి ఆయన జన్మదినాన్ని మొదటిసారిగా సంస్థలోనే అత్యంత ప్రత్యేకంగా జరుపుకున్నారు. విద్యా రంగానికి ఆయన చేసిన సేవలు విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎప్పటికీ ప్రేరణగా నిలుస్తాయని అధికారులు అభిప్రాయపడ్డారు. ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘము కో - కన్వీనర్ చేరియల శ్రీనివాస్ తో ఉద్యోగులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**-అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి**

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**-శంషాబాద్ లో ముఖ్య నాయకులతో సర్పంచ్ ఎన్నికలపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి)** గ్రామ సర్పంచ్ ఎన్నికలలో గెలిపి లక్ష్యంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని రాజేంద్రనగర్ ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై శంషాబాద్ ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, జరుగుతున్న అభివృద్ధిని గ్రామ గ్రామాన్ని తీసుకెళ్లి ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. మున్సిపాలిటీలో ఉన్న ముఖ్య నాయకులంతా గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించాలన్నారు. సర్పంచ్ ఎన్నికలలో ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త ప్రతి ఇంటిని సందర్శించి, పార్టీ అభ్యర్థులను గెలిపించే విధంగా చైతన్యం చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిపించే విధంగా కృషి చేయాలన్నారు. ప్రతి ఒక నాయకుడు గ్రామంలో 20 ఓట్ల చొప్పున ఎంపిక చేసుకొని ఆ ఓట్లను పార్టీ అభ్యర్థులకు పడేవిధంగా కృషి చేస్తూ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ గుప్త, నీరటి రాజు ముదిరాజ్, బండి గోపాల్ యాదవ్, మహేందర్ రెడ్డి, ఆయిల్ కుమార్,శ్రీనివాస్ గౌడ్, జహంగీర్ ఖాన్, మహేందర్ ముదిరాజ్, సంతోష్ గౌడ్, చేవెళ్ల ప్రసాద్, శివాజీ, శ్రీనివాస్, మెరుగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం డబుల్ బెడ్‌రూం కాలనీ సందర్శన కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** గత కొన్ని సంవత్సరాలుగా కాలనీ ప్రజలు అనేక సమస్యలకు ఇబ్బంది పడుతున్నారు ముఖ్యంగా రాత్రి సమయంలో స్ట్రీట్ లైట్లు పనిచేయకపోవడం, లిఫ్ట్‌లు పనిచేయకపోవడం అలాగే గత ప్రభుత్వం కాలంలో డబుల్ బెడ్‌రూం గేటు ముందుకు ఏర్పాటు చేసిన వైన్ షాప్ కారణంగా మద్యం సేవించిన వ్యక్తులు రాత్రివేళల్లో కాలనీ లోపలకు ప్రవేశించడం వల్ల మహిళలు, యువతులు భయాందోళనలకు గురవుతున్న విషయం కార్పొరేటర్ వివరించారు. ఈ పర్యటనలో క్రిస్టియన్ కాలనీ అధ్యక్షుడు హరిందర్ రెడ్డి , క్రాంతి హిల్స్ కాలనీ అధ్యక్షుడు రామ్ రెడ్డి డబుల్ బెడ్‌రూం కాలనీ అధ్యక్షుడు శివ మరియు కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు. సమస్యలను సమగ్రంగా వివరించారు. సమస్యలను గమనించిన కార్పొరేటర్ వెంటనే స్పందించారు. స్ట్రీట్ లైట్ల సమస్యపై డ్యూటీ అధికారిగా ఉన్న ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ హనుమంతు తక్షణ చర్యలు తీసుకొని లైట్లను సరిచేయాలని ఆదేశించారు. లిఫ్ట్‌లు, భద్రతా సమస్యలు, వైన్ షాప్ వల్ల ఏర్పడుతున్న అసౌకర్యాలపై సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వారు సూచించారు.

# బిల్ కలక్టర్ రాజశేఖర్ పై చర్యలు తీసుకోవాలి

**-తొండుపల్లి నాయకులు,స్థానికులు**

**- ఇందిరమ్మ ఇళ్ల స్థలాలకోసం లక్షలు వసూలు చేసినట్టు స్థానికుల అరోపన**

**- బిల్ కలక్టర్ పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సుమన్ రావుకు ఫిర్యాదు చేసిన స్థానికులు**





**రాజేంద్రనగర్, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి)** బిల్ కలక్టర్ రాజశేఖర్ పై చర్యలు తీసుకోవాలని తొండుపల్లి గ్రామ నాయకులు, స్థానికులు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 163 లో ఇందిరమ్మ పథకం కింద ఇళ్ల స్థలాలు ఇవ్వగా మిగిలిన 24 ప్లాట్లు కబ్జా విషయం తెలిసిందే. అయితే ప్లాట్ల కబ్జా కు 10వ వార్డు లో మున్సిపాలిటీ బిల్ కలక్టర్ గా పని చేస్తున్న రాజశేఖర్ కబ్జా దారులకు సహకరించడంమే కాకుండా పెద్ద మొత్తంలో డబ్బు వాసుల్ చేసినట్టు అ-రోపనలు వినిపిస్తున్నాయి. అమయక నిరుపేద ప్రజల నుండి ఇందిరమ్మ ఇంటి స్థలం ఇప్పిస్తామని లక్షలు వసూలు చేసిన దలారులకు సహకరించినట్టు స్థానికంగా రాజశేఖర్ పై అరోపనలు వినిపిస్తున్నాయని శంషాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ సుమన్‌రావు కు స్థానికులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అయితే తాజాగా కబ్జా చేసిన ప్లాట్లకు బిల్ కలక్టర్ సహకరించారని అరోపనలతో స్థానికులు రాజశేఖర్ పై ఫిర్యాదు చేశారు. రాజశేఖర్ అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్మ గంటి అంజయ్య, రాచమల్ల జయసింహా, బాత్కు శ్రీనివాస్, బెదిరిపాటి సుధాకర్, రాచమల్ల రాజు, ఉప్పర అశోక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్**

**- బిజెపి సర్పంచ్ అభ్యర్థి కుమార్ యాదవ్ కు మద్దతుగా నర్కుడలో ఎన్నికల ప్రచారం**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి)** కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నాన్నవాళ్ళ కుమార్ యాదవ్ కు మద్దతుగా గురువారం ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గ్రామంలో బిజెపి బలపరిచిన అభ్యర్థి సర్పంచిగా గెలుపొందడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గత పది సంవత్సరాలు గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నర్కుడ గ్రామంలో ప్రతి ఒక్కరి మద్దతు బిజెపి బలపరిచిన అభ్యర్థికే ఉందన్నారు. మరోసారి బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నాన్నవాళ్ళ కుమారి యాదవ్ కు ఎన్నికల అధికారులు కేటాయించిన కత్తెర గుర్తుపై ప్రతి ఒక్కరు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాశం శ్రీధర్, బుక్క ప్రవీణ్,మోండె కుమార్ యాదవ్, నాగేష్ గౌడ్, విష్ణు ముదిరాజ్, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అవినీతిని జాతీయస్థాయిలో ఎండగడతాం

**-భారీ భూ కుంభకోణానికి ప్రభుత్వం కుట్ర**

**- హిల్ట్ పాలసీకి వ్యతిరేకంగా టిఆర్ఎస్ నిరసన**

**-రెగ్యులరైజ్ చేసుకుంటే బీఆర్ఎస్ వస్తే ఇబ్బందులు పడతారు**

**మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి**




**మేడ్చల్, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి, పరిపాలన కరువైందని, హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్ఫర్మేషన్ పాలసీ పేరిట తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో భారీగా భూ కుంభకోణం చేసేందుకు ప్రయత్నిస్తుందని మాజీ కార్మిక శాఖ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆరోపించారు. హిల్ట్ పాలసీకి వ్యతిరేకంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు జిహెచ్ఎంసి మేడ్చల్ డివిజన్లోని పారిశ్రామిక వాడలో పోరుబాట కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పారిశ్రామిక వాడలో పర్యటించి పలువురు అంతరాష్ట్ర కార్మికులను పలకరించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంబిపూర్ రాజు, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీఎస్ ఐపాస్ ద్వారా పరిశ్రమలను ఆహ్వానిస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదే టిఎస్ఐపాస్ ను పరిశ్రమల భూములు అమ్మడానికి వాడుకోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇతర రాష్ట్రాలలో పరిశ్రమల భూములను 50 శాతం భూమిని వెనక్కి తీసుకొని ప్రజా ఉపయోగ కార్యక్రమాలకు వినియోగిస్తున్నారని, ల తెలంగాణ కాంగ్రెస్ సర్కారు కనీసం ఆ విధానాన్ని కూడా పాటించడం లేదని మండిపడ్డారు. ఈ భూ కుంభకోణంపై న్యాయపోరాటం చేస్తూనే, ఢిల్లీ వరకు కాంగ్రెస్ అవినీతిని జాతీయస్థాయిలో ఎండ కడతామని పేర్కొన్నారు. పారిశ్రామిక భూములను ఎవరైనా రెగ్యులరైజ్ చేసుకుని తీసుకుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ప్రజా ప్రయోజనార్థం ఉపయోగిస్తామని సూచించారు. హిల్ట్ పాలసీ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం 5వందల కోట్ల రూపాయల భూ కుంభకోణాన్ని చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. కాంగ్రెస్ సర్కారు 45 రోజుల్లోగా ఈ ప్రక్రియను పూర్తిచేసేందుకు యత్నిస్తోందని అన్నారు. ఈ పారిశ్రామిక భూముల్లో ఒక్కో ఇక్కడ విలువ కనీసం 40 నుంచి 50 కోట్ల రూపాయలకు తక్కువ కాకుండా ఉందని చెప్పుకొచ్చారు. పారిశ్రామిక భూములు అన్నింటిపై సీఎం అనుచరులు, సోదరులు, ప్రభుత్వ పెద్దల అన్యాయులు ఇప్పటికే ఒప్పందాలు చేసుకున్నారనే అనుమానాన్ని వారు వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చేసిన ఈ నిబంధనలను పక్కనపెట్టి అతి తక్కువ ధరలకు రెగ్యులరైస్ చేస్తామంటూ భారీ భూ కుంభకోణానికి తెర లేపారని దుయ్యబట్టారు.

# మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

### - మహేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కాకి ఈశ్వర్ ముదిరాజ్



**మహేశ్వరం, డిసెంబర్ 04, (ప్రజా జ్యోతి)**మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మహేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాకి ఈశ్వర్ ముదిరాజ్ అన్నారు. మహేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాకి ఈశ్వర్ ముదిరాజ్ నామినేషన్ దాఖలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మహేశ్వరం మండలంలో నామినేషన్ల ప్రక్రియలో భాగంగా, మహేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాకి ఈశ్వర్ ముదిరాజ్ (డిసెంబర్ 4, 2025) నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కాకి ఈశ్వర్ ముదిరాజ్ గారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా, దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, కాకి ఈశ్వర్ ముదిరాజ్ గ్రామ అభివృద్ధికి అంకిత భావంతో పని చేస్తారని, కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయనకు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూన యాదయ్య, రఘుపతి, అల్లె కుమార్, పోతర్ల తిరుపతి, జంగయ్య, లాజర్, ఏపూరి నరసింహ, హరి, మహబూబ్ తదితరులతో పాటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమ అభివృద్ధి సాధ్యం


### -బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన
### - కందుకూరు మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి

**మహేశ్వరం, డిసెంబర్ 04, (ప్రజా జ్యోతి)**కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమ అభివృద్ధి సాధ్యం అని కందుకూరు మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి అన్నారు. కందుకూరు మండలంలో కాంగ్రెస్ హవా కొనసాగుతుంది. అన్నోజిగూడకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అట్టె నాయక్ కాంగ్రెస్ లో చేరారు. మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో కండువాలు కప్పుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు బొక్క జంగారెడ్డి తెలిపారు. కందుకూరు మండలం మీరా?న్ పేటలో ఫ్యూచర్ సిటీ ఏర్పాటు వల్ల ఈ ప్రాంత భూములు ధరలు పెరిగాయని అన్నారు. కొత్త నగరం ఏర్పాటు వల్ల యువత, నిరుద్యోగులకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని జంగారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కె ఎల్ ఆర్ నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గంలో హస్తంపార్టీ



బలోపేతం అవుతుందని బిజెఆర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేష్ సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాపై పోలీసుల ప్రత్యేక నిఘా




**తలకొండపల్లి, డిసెంబరు 04 (ప్రజాజ్యోతి):**సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు,రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తలకొండపల్లి ఎస్ఐ ఏ.శ్రీకాంత్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. నిజనిజాలు తెలుసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ వాట్సఫ్ ఫేస్బుక్‌లో ఫార్వర్డ్ చేయకూడదని తెలిపారు. గ్రామ పంచాయతి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఇతరేతర పార్టీలకు సంబంధించిన వ్యక్తులు కాబట్టి వారు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులైన,కార్యకర్తలైనా సోషల్ మీడియాలో ఏం చేసినా తమకేం కాదన్న ధీమాతో సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు వాట్సఫ్, ఫేస్‌బుక్‌లో ఇతరేతర పార్టీలను కించపరిచే విధంగా పోస్టులు పెడితే వారిపైనా కూడా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాట్సఫ్ గ్రూప్‌లో విద్వాంసాలకు,విషపూరితలతో పాటు ఇతరేతర పార్టీలను కించపరిచే విధంగా పోస్టు పెడితే దానికి గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యతతో పాటు వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ ఏ.శ్రీకాంత్ పేర్కొన్నారు.

# విద్యకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాభివృద్ధికి యువత ముందుకు రావాలి విద్యా కమిటీ చైర్మన్ మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఐలయ్య గౌడు

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 4(ప్రజా జ్యోతి)** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జగదీర్ గుట్ట మగ్గం నగర్ యందు 2004-05 యందు ఏడవ తరగతి చదివి న పూర్వ విద్యార్థులు అందరూ కలుసుకొని గతంలో చదువుకున్న పాఠశాలకు తమ వంతుగా అన్ని తరగతి గదులకు పెయింటింగ్ వేయించుటకు నిర్ణయించుకుని పాఠశాల కు రంగులను మరియు 150 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్సిల్ ఎరాజర్ లను ఉచితంగా ఇవ్వడం జరిగిందిఇట్టి కార్యక్రమం తేదీ 4 డిసెంబర్ 2025 నాడు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మాజీ కౌన్సిలర్ శ్రీమతి గూడవరమ్మ ఐలయ్య గౌడ్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు రంగులను విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందించడం జరిగింది ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో విద్యకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రవీణ్ మధు డేవిడ్ సాయి నాగేష్ జ్యోతి రజిత జానకి మాయ మరియు ఉపాధ్యాయులు మహిపాల్ చంద్రకళ బ్లెస్సి శైలజ పాల్గొనడం జరిగింది



# సైన్స్ ఫెయిర్ ను ప్రారంభిస్తున్న పాఠశాల డైరెక్టర్ ఇంద్ర రాణి



**బోయినపల్లి ,డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి):** సైన్స్ ఫెయిర్‌తో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుందని మమతా విద్యాలయాల డైరెక్టర్ ఇంద్ర రాణి అన్నారు. కంటోన్మెంట్ పరిధిలోని వేమాన్ నగర్ మమతా హైస్కూల్‌లో రెండు రోజుల్లపాటు సైన్స్ ఫెయిర్ నిరవహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మమతా విద్యాలయాల డైరెక్టర్ ఇంద్ర రాణి హాజరై ప్రారంభించారు. ఈ క్రమం లో విద్యార్థుల ప్రయోగాలను వీక్షించారు. విద్యార్థుల ఏరాటు చేసిన స్టాల్ లను ఆమె సందర్శించి విద్యార్థులందరిని అభినందిం చారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు అందరిని ఆకట్టుకున్నాయి ఈ సందర్భాంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు రూపొందించే ప్రాజెక్టులు పేటెంటు తీసుకునే స్థాయి కి ఎదిగేలా తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు కృషి చేయాలనీ అన్నారు అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



**బోయినపల్లి, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి):** బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ని నందమూరి నగర్ లో బస్సు స్టాప్ లో రెండు రోజుల క్రితం గుర్తుతెలియని ఓ వ్యక్తి గాయపడి ఉండడంతో అతడిని బోయినపల్లి పోలీసులు చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్టు ఆసుపత్రి డాక్టర్ తెలిపారు. అయితే ఆ వ్యక్తి ఆచూకీ తెలియకపోవడంతో మృత దేహాన్ని మార్చురీలో భద్రపరిచామని, ఆచూకి తెలి సిన వారు బోయినపల్లి పోలీసులను ఆశ్రయి ంచాలని ఎస్సై అవినాష్ బాబు తెలిపారు.

# మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ ని కలిసిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి





**మహేశ్వరం, డిసెంబర్ 04, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ ని బంజారాహిల్స్ లోని వారి నివాసంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బడంగ్ పేట్ కార్పొరేషన్ లోని మైనారిటీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించడం జరిగింది. వారి ఆశీస్సులు సలహాలు తీసుకోవడం జరిగింది. మంత్రి అత్యంత ఆదరణతో మాట్లాడి, తమ సమయాన్ని కేటాయించినందుకు వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# అక్రమంగా మద్యం తరలిస్తున్న తెలుపు రంగు బ్రీజా కారు సీజ్

**శంకర్ పల్లి డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి)** శంకర్పల్లి మండల పరిధిలో గురువారం నాడు సాయంత్రం జైపాల్,(39)సం.రాలు, నివాసం: ఆలం ఖాన్ గూడ శంకర్పల్లి నుండి ఆలం ఖాన్ గూడకు అక్రమంగా మద్యం తరలిస్తుండగా రావులపల్లి కలాన్ గేటు దగ్గర కారుతో సహా అక్రమంగా తరలిస్తున్న మద్యం ని పట్టుకొని అతని వద్ద నుంచి 16 లీటర్ల( 60 బాటిల్లు) విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మద్యాన్ని కారుని సీజ్ చేసి, కేసు నమోదు చేశారు.

## హిల్టప్ పాలసీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరు బాటు




**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 4(ప్రజా జ్యోతి)** నిరసన తెలిపిన మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్టప్ పాలసీ పేరుతో రూ. కోట్లు విలువైన పారిశ్రామిక భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్రను వెంటనే రద్దు చేయాలని ప్లే కార్డులతో నిరసన తెలుపుతూ మెడ్చల్ లోని పారిశ్రామికవాడలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి , మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి మరియు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పర్యటించారు

# మహిళా అదృశ్యం



**బోయినపల్లి, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి):** ఇంట్లో నుండి బయటకు వెళ్లి మహిళా అదృశ్యమైన సంఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చేటు చేసుకున్నది ఎస్సై అవినాష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం లాలియ్య అతని భార్య రాత్లా వత్ సునీత (27 ) ఓల్డ్ బోయిన పల్లి ఆర్ఆర్ నగర్ లో నివాసము వుంటు న్నారు . ఈ క్రమం లో రెండు రోజుల క్రితం సునీత బయటకు వెళ్లివ స్తాను అని ఇంటినుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు బంధువులను తెలిసిన వారిని ఆరా తీసిన ఫలితం లేకుండా పోయిం ది , అనుమానం వచ్చిన భర్త తన బోయినపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసాడు కేసునమోదు చేసుకున్న పోలిసులు దర్యాప్తు ప్రారంభించారు. అయితే ప్రవీణ్ అనే వ్యక్తి కి సునీతకు ప్రేమ వ్యవహారాలు నడుస్తూ అన్నాయని అతనితో ఫోన్ లో మాట్లాడుతుండటం గమని ంచానని ప్రవీణ్ అనే వ్యక్తిపైనే అనుమానం ఉన్నట్లు భర్త ఫిర్యాదులో పేర్కొన్నాడు దీంతో ప్రవీణ్ ఫోన్ ఆధారంగా విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## తుర్కయంజాల్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్ లో కలిపితే ఖబర్దార్

### - బిజెపి పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి)** తుర్కయం జాల్ మున్సి పాలిటీ జిహె చ్ఎంసి చార్మినార్ జోన్ లో విలీనం చేయ ండంపై తుర్క య ంజాల్ మున్సిపాలిటీ బిజెపి నా యకులు తీవ్రంగా మండిపడ్డారు. తుర్కయం జాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నాగార్జునసాగర్ జాతీయ రహదారి తుర్కయంజాల్ చౌరస్తాలో పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎలిమినేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ జోన్ కు ఆనుకుని ఉన్న తుర్కయంజాల్ మున్సిపాలిటీ ని జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోన్ లో విలీనం చేయకుండా కనీస అవగాహన లేకుండా ఎక్కడో దూరాన ఉన్న చార్మినార్ జోన్ లో కలపడం పట్ల వారు తెలంగాణ ప్రభుత్వం పై తీవ్రంగా మండిపడ్డారు. వెంటనే చార్మినార్ జోన్ లో విలీనాన్ని ఉపసంహరించుకొని ఎల్బీనగర్ జోన్ లో కలపాలని లేని పక్షంలో తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు,శ్రేణులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పేస్ -2 లో భారీ వాహనాల రాకపోకలను ఆపాలి

### -సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్.

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 4(ప్రజా జ్యోతి)** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ఇందిరమ్మ పేస్ -2 లో భారీ వాహనాలు రాకపోకల వల్ల స్థానిక ప్రజలకు ఇబ్బంది జరిగింది అన్ని, హెవీవేకిల్స్ రాకుండా కమాన్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వలని ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయినా జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ఇందిరమ్మ పేస్ -2 లో గత కొంత కాలంగా చుట్టూ ప్రక్కల వున్న కాలనీ నాయకులు ఇందిరమ్మ కాలనీ లో ఉంటున్న పేద ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అందులో భాగంగా ప్రవేటు వెంచర్ల నిర్మాణలకు భారీ వాహనాలు ఇందిరమ్మ పేస్ -2 లో నుండి రావడం వల్ల మలుపుల రోడ్డులో ఆ వాహనాలు తిరగడం ఇబ్బందిగా ఉంది అన్ని గతంలో అనేక సార్లు స్థానిక ప్రజలు భారీ వాహనాలను అడ్డుకోవడం జరిగింది అన్ని వారు గుర్తు చేశారు. కనుక ఈ మలుపు చిన్న రోడ్డులో నుండి భారీ వాహనాలు రాకుండా ఇందిరమ్మ కాలనీలో కమాన్ ఏర్పాటు చేయాలనీ వారు డిమైండు చేశారు. ఈ కార్యక్రమం సిపిఐ నాయకులు ఆశి. యాదయ్య, పొన్నకంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలారా... ఆశీర్వదించండి

### - నాగర్ గూడా గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా
### - నాగర్ గూడ సర్పంచ్ అభ్యర్థి బండ స్వరూప మహేందర్ గౌడ్






**చేవెళ్ల డిసెంబర్ 04(ప్రజా జ్యోతి):** ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే నాగర్ గూడ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని నాగర్ గూడ సర్పంచ్ అభ్యర్థి బండ స్వరూప మహేందర్ గౌడ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలో నాగర్ గూడ గ్రామంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ...గ్రామ ప్రజలే నాకు శ్రీరామ రక్ష అని ప్రజల కోసం నిరంతరం కష్టపడుతూ ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని, ఆపదలో అండగా ఉంటానని అన్నారు. గ్రామ ప్రజల్లో నేను మీలో ఒక్కడిగా ఉండి బాధ్యతగా పని చేస్తామన్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ప్రజల సంక్షేమం కోసం నిజాయితీగా పనిచేసే అభ్యర్థిగా అందరికీ అందుబాటులో ఉంటూ మీ ముందుకు వస్తున్నానని నిండు మనసుతో ఆదరించి నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# పామాయిల్, లేబుల్స్ మరియు రోజువారీ పోషకాహారంపై అపోహలపై అవగాహన

### - పోషకాహార నిపుణురాలు సాక్షి లాల్వానీ

**సోమాజిగూడ,డిసెంబర్4(ప్రజాజ్యోతి) :** వంట నూనె ఎంపిక, లేబుల్ రీడింగ్ మరియు సురక్షితమైన వంట పద్ధతుల గురించి రోజువారీ ఆందోళనలను స్పష్టం చేసే పోషకాహార నిపుణురాలు సాక్షి లాల్వానీని ఎపిసోడ్ కొవ్వులు, పోషకాహారం మరియు భారతీయ వంటశాలలలో పామాయిల్ పోషించే ముఖ్యమైన పాత్రపై ఆధారాల ఆధారిత అంతర్దృష్టులతో సంబంధిత ఆహార సంభాషణలను ఎపిసోడ్‌లు మిళితం చేస్తాయని ప్రతినిధులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి ఎపిసోడ్‌లో, సాక్షి పామాయిల్ యొక్క ప్రాథమికాలను వివరిస్తుంది, ఇది ఆయిల్ పామ్ చెట్టు పండు నుండి సేకరించిన మొక్కల ఆధారిత నూనె. పామ్ ఓలిన్ సహజంగా ట్రాన్స్-ఫ్యాట్ రహితంగా, అధిక ఉష్ణోగ్రతల వద్ద స్థిరంగా ఎలా ఉంటుందో, విటమిన్ "ఈ" టోకోట్రియానాల్స్‌ను కలిగి ఉంటుందని మరియు ఎర్ర పామ్ ఆయిల్‌లో ప్రొవిటమిన్ "ఏ" యొక్క మూలం అయిన బీటా కెరోటిన్ ఉంటుందని అన్నారు పామ్ ఆయిల్ యొక్క సమతుల్య కొవ్వు ఆమ్ల మిశ్రమాన్ని సుమారు 50% సంతృప్త, 40 శాతం మోనోశాచురేటెడ్ మరియు 10శాతం పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు హైలైట్ చేస్తున్నాయన్నారు. మరియు ఏదైనా ఒక నూనెను తొలగించడం కాదు, స్మార్ట్ వంట అలవాట్లు ఆరోగ్యకరమైన భోజనానికి కీలకమని అన్నారు. తదుపరి ఎపిసోడ్‌లో "నో పామ్ ఆయిల్" లేబుల్‌ల పెరుగుతున్న రూపాన్ని ఆమె వివరిస్తుంది మరియు ఈ ట్యాగ్‌లు ఎక్కువగా మార్కెటింగ్-ఆధారితంగా ఎలా ఉన్నాయో, నిజమైన పోషక విలువను ప్రతిబింబించకుండా ఆరోగ్యంగా ఉండటం అనే భావనను సృష్టించడానికి రూపొందించబడినట్లు వివరిస్తుందన్నారు.





# అనుముల రేవంత్ రెడ్డి కాదు..
# అవినీతి అనకొండ...
## - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 4(ప్రజా జ్యోతి)** హైదరాబాద్ నగరంలోని పారిశ్రామికవాడల్లో ఉన్న 5 లక్షల కోట్ల రూపాయల విలువైన భూములను దోచుకునే హిల్టప్ కుట్ర మీద పోరుబాట చేస్తూ ఈరోజు బిఆర్ఎస్ చేపట్టిన పోరుబాట కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిధిగా హాజరవ్వగా, కేటీఆర్ తో పాటుగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ , ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు , సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి , పార్లమెంటరీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నిర్ణయాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియా ముఖంగా సీఎం రేవంత్ రెడ్డి తీరుపై మీడియా ముఖంగా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం హిల్టప్ (హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫార్మేషన్ పాలసీ) పేరుతో 5 లక్షల కోట్ల రూపాయల భారీ భూ కుంభకోణానికి పాల్పడుతోంది. ఒకప్పుడు ప్రభుత్వాలు ప్రజలకు, పరిశ్రమల కోసం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారు. పరిశ్రమలు వద్దంటూ... అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు కట్టుకోమని పారిశ్రామిక భూములను ఇస్తున్నారు. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేట్ వ్యక్తుల భూములు కావు. ప్రైవేట్ వ్యక్తులకు ప్రజల కోసం ప్రభుత్వం ఇచ్చిన భూములు. కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇవ్వడం జరిగింది. మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే, ప్రభుత్వం కేవలం 4,000 రూపాయలకే ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తోంది. హైదరాబాద్ నగరంలో పేదలకు ఇండ్లకు, పాఠశాలలకు, ఆసుపత్రులకు, చివరికి స్మశానాలకు కూడా స్థలం లేదు. కానీ, ప్రైవేట్ వ్యక్తులకు 9,300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటోంది. ఈ 9,300 ఎకరాల భూములను తిరిగి వెనక్కితీసుకొని, అక్కడ కాంగ్రెస్ చెబుతున్న ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్కూల్స్, ఆసుపత్రులు కట్టాలి. హైదరాబాద్‌లో స్థలం లేదని చెప్పి ఇప్పటిదాకా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కాంగ్రెస్ కట్టలేదు. ఇక్కడ ఉన్న కంపెనీలు తరలివెళ్తే, హైదరాబాద్ నగరంలో వాటిపైన ఆధారపడిన లక్షల మంది ఉపాధి పోతుంది. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ కుంభకోణాన్ని ప్రజలకు వివరించేందుకే ఈరోజు పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తున్నాము. ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్న భూముల ధర నిర్ధారణ, దాని వెనుక ఉన్న అసలు నిజాలు నిగ్గుతేల్చాలన్న ఉద్దేశంతోనే ఈ పర్యటనలు చేస్తున్నాము. ఈ అంశాన్ని ఇక్కడితో మా పార్టీ వదిలిపెట్టదు. హిల్ట్ (హిల్ట్) పాలసీ కుంభకోణం పైన త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తాము. నగరంలో కాలనీలలో ప్రజలకు ఈ అంశాన్ని వివరిస్తాము, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తాము. ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు పోతాము. ఈ పాలసీని వెనక్కి తీసుకొని, లక్షల కోట్ల విలువైవ ప్రజల భూమిని కాపాడే దాకా మా పోరాటం కొనసాగుతుంది. అవసరమైతే న్యాయపోరాటం చేస్తాము. మా ప్రభుత్వం రాగానే ఈ పాలసీని రద్దు చేస్తాము. అవసరమైతే ఇందుకోసం ఒక చట్టాన్ని తీసుకువస్తాము. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగస్వాములు కావద్దని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేస్తున్నాము. ఎవరైనా అత్యాశకు వెళ్లి ప్రభుత్వానికి డబ్బులు కడితే, అటు పారిశ్రామిక భూములతో పాటు డబ్బులు కూడా పోతాయన్న విషయాన్ని గుర్తుంచుకోండి. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఇంతటి భారీ కుంభకోణాన్ని, దోపిడీని చూసి తట్టుకోలేక... తెలంగాణ పట్ల ప్రేమ ఉన్న ఓ తెలంగాణ బిడ్డ మాకు సమాచారం ఇచ్చారు. ప్రభుత్వం చేస్తున్న దోపిడీ పైన మేము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, సమాచారం లీక్ అయింది అంటూ ప్రభుత్వం బాధపడుతోంది. చిత్తశుద్ధి ఉంటే తమ ప్రభుత్వం చేస్తున్న దోపిడీ పైన ప్రజలకు సమాధానం చెప్పాలి. మేము పర్యటిస్తున్న జీడిమెట్ల ప్రాంతంలో మార్కెట్ ధర గజానికి కనీసం లక్ష రూపాయలు ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం 4,000 రూపాయలకే పూర్తిగా భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడతామని చెబుతోంది. ఒకవైపు 170 కోట్ల రూపాయలకు ఎకరం చొప్పున భూములు అమ్మిన ప్రభుత్వం అంటూ రోజు వార్తలు రాయించుకుంటున్న సర్కార్, మరోవైపు కేవలం కోటి రూపాయలకు ఎకరం చొప్పున జీడిమెట్లలో భూమిని ఎలా అమ్ముతుంది? ఇది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుంభకోణానికి క్షేత్రస్థాయిలో ఉన్న నిదర్శనం. మేము గతంలో తెచ్చిన గ్రిడ్ (గ్రిడ్) పాలసీ ద్వారా కేవలం ఐటీ కార్యాలయాలు మాత్రమే నిర్మాణం చేసేందుకు అవకాశం ఉండేది. ఐటీ కార్యాలయాల ఏర్పాటు వలన ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు ఆర్థిక కార్యకలాపాలు కూడా పెరుగుతాయి, పరోక్షంగా అనేకమందికి ఉపాధి లభిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, మా పాలసీ ఆదర్శం అయితే... ఈ పారిశ్రామిక భూములలో ఎలాంటి కాలుష్యం లేని పరిశ్రమలకు మాత్రమే తిరిగి భూములు కేటాయించాలి. ఐటీ వంటి పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు మాత్రమే అనుమతించాలి. అంతేకానీ అప్పనంగా అపార్ట్‌మెంట్లకు, విల్లాలకు ఇస్తామంటే కుదరదు. హైదరాబాద్ నగరం నుంచి కాలుష్య కారక పరిశ్రమలను బయటకి పంపించాలన్నది అందరి ఉద్దేశం. అందుకే ఎలాంటి పొల్యూషన్ లేని అంతర్జాతీయ స్థాయి ఫార్మాసిటీని ఏర్పాటు చేశాము. దాన్ని కూడా రేవంత్ రెడ్డి తన రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వాడుకుంటున్నాడు. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ పేరుతో ఫార్మాసిటీ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. రేవంత్ రెడ్డికి తెలిసింది కేవలం రియల్ ఎస్టేట్ దందా మాత్రమే. అందుకే అక్కడ ఫార్మాసిటీలోనూ, ఇక్కడ పారిశ్రామిక భూముల్లోనూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. అనంతరం జీడిమెట్ల పారిశ్రామిక లోని పలు పరిశ్రమలను సందర్శించి కార్మిక సమస్యలపై కార్మికులతో, పారిశ్రామిక వేత్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# క్షయ రహిత ప్రపంచాన్ని చేరుకోవడమే లక్ష్యంగా ఏరోవాకేర్ సేవలు

## - ఈ లక్ష్యంలో భాగంగా ట్రాన్స్‌ఫార్మింగ్ టుమారో ఫౌండేషన్‌తో భాగస్వామ్యం....



**సనత్ నగర్,డిసెంబర్4 (ప్రజాజ్యోతి)** : క్షయవ్యాధి కారణంగా ప్రాణాలను కోల్పోకుండా, క్షయ రహిత ప్రపంచాన్ని సృష్టించాలనే సామాజిక దృక్పథంతో ఏరోవాకేర్ అనే వైద్య సంస్థ (స్వచ్ఛంద సేవా సంస్థ) తెలంగాణలోని ఇండియన్ రెడ్‌క్రాస్‌లో అధికారికంగా ప్రారంభించబడిందని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మింగ్ టుమారో ఫౌండేషన్ భాగస్వామ్యంతో, క్షయవ్యాధిని సమూలంగా నివారించడానికి, తొలగించడానికి.. కమ్యూనిటీలు, వైద్యులు, ఆవిష్కర్తలను ఐక్యం చేసి మార్పు తీసుకురావడానికి ఏరోవాకేర్ అడుగులు వేస్తుందన్నారు. ఏరోవాకేర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీతో కలిసి తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిటీ హెల్త్ సేవలను బలోపేతం చేస్తోంది, సకాలంలో సంరక్షణ, దుర్బల పరిస్థితుల్లో ఉన్న సమూహాలకు చేరువ కావడంపై ప్రత్యేక దృష్టి సారించింది. క్రిటికల్ కేర్ రవాణాకు ప్రాధాన్యతను మెరుగుపరచడానికి, ఆరోగ్య శిబిరాలు, రక్తదాన సంబంధిత కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి, విపత్తులు, వైద్య అత్యవసర పరిస్థితులలో త్వరగా స్పందించగల స్వచ్ఛంద సేవకుల సామర్థ్యాన్ని పెంపొందించడానికి వారు కలిసి పని చేస్తారన్నారు. ఈ సందర్భంగా ఏరోవాకేర్ సహ వ్యవస్థాపకురాలు శ్రీక్షిత సోలిపురం మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా ఏరోవాకేర్ అవసరమైన వారికి గ్రామీణ ప్రాంతాల్లో ముందస్తు గుర్తింపు, రోగ నిర్ధారణ కార్యక్రమాలను విస్తరించడంతో పాటు నివారణ, సంరక్షణను అందించడానికి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు అవగాహన కల్పిస్తుంది. చికిత్సకు కట్టుబడి ఉండటం మరియు రోగి ఫలితాలను మెరుగుపరచడానికి సాంకేతికతను ఉపయోగించడం, క్షయవ్యాధికి వ్యతిరేకంగా పోరాటంలో ప్రపంచ అవగాహన పెంచడం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తాయి. అవగాహన మాత్రమే కాకుండా ఉత్తమ పద్ధతులు, ఫలితాల ఆధారిత సంరక్షణను పెంచడంలో దృషి కేంద్రీకరించింది. ఏరోవాకేర్ అనేది ప్రధాన ఆరోగ్య సంరక్షణ చొరవ... ఇది కరుణ, సైన్స్ సమ్మిళితంగా టిబిని సమూలంగా అంతం చేయడం సాధ్యమవుతుందనే అచంచల నమ్మకంపై నిర్మించిన ఉద్యమం అని అన్నారు.

# ఘనంగా ఘంటసాల 103వ జయంతి వేడుకలు



**తలకొండపల్లి,డిసెంబరు 04 (ప్రజాజ్యోతి):** గానగాంధర్వుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి వేడుకలు తలకొండపల్లి మండల కేంద్రంలోని అక్షర పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఘంటసాల అభిమాన సంఘం మరియు ఫ్రెండ్స్ యూత్ తలకొండపల్లి వారు సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల మరియు ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లకు చెందిన విద్యార్థులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. జయంతి సందర్భంగా నిర్వహించిన పాటల పోటీల్లో విద్యార్థులు ఘంటసాల అమర గీతాలను ఆలపించి ప్రేక్షకులను అలరించారు. పాటల పోటీల్లో నిలచిన విజేతలకు నిర్వాహకులు బహుమతులను ప్రదానం చేశారు. ఘంటసాల అభిమాన సంఘం సభ్యులు పాడిన పాటలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి,సిఎచ్. విష్ణు వర్ధన్,యాదయ్యలు మాట్లాడుతూ..సంగీతంలో భావవ్యక్తీకరణకు చిరస్మరణీయ ఉదాహరణ ఘంటసాల అని అన్నారు. యువత ఆయన పాటలను అభ్యసించి సంగీత విలువలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు తరతరాలకు సంగీత వైభవాన్ని పరిచయం చేస్తాయని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో అక్షర పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి,ఘంటసాల అభిమాన సంఘం సభ్యులు మోహన్ రెడ్డి,సిఎచ్. విష్ణు వర్ధన్,చెన్నయ్య,చెన్నకేశవులు,ఫ్రెండ్స్ యూత్ ప్రెసిడెంట్ యాద య్య,శ్రీనివాస్,ప్రజాజ్యోతి తలకొండపల్లి విలేఖరి మీసాల మహేష్,ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



**తలకొండపల్లి డిసెంబరు04 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గొర్రె జంగయ్య బుధవారం రాత్రి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ ఎండి. కాసు శ్రీనివాస్ రెడ్డి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి తక్షణ సహాయంగా స్థానిక నాయకుల ద్వారా దహన సంస్కారాల కోసం డోకూరి ప్రభాకర్ రెడ్డి రూ. 3 వేల రూపాయలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు శతాబ్ది టౌన్షిప్ ఎండి. కాసు శ్రీనివాస్ రెడ్డి రూ. 4వేల రూపాయలు బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీ. శ్రీనివాస్ గౌడ్,సోప్పరి సంతోష,మాజీ వార్డు సభ్యులు పబ్బతి వెంకటయ్య,శ్రీపతి నాయకులు తిరుపతయ్య,సొప్పరి చిన్న జంగయ్య, రాము,శ్రీను,శేఖర్,ఢిల్లీ ఆంజనేయులు ,మహేష్,యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మీరా న్ పేటలో కార్యకర్తల అభిప్రాయ సేకరణ

**సర్పంచ్ అభ్యర్థి ఎంపిక గెలుపు బాధ్యత స్థానిక నాయకత్వానిదే**

**మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి వ్యాఖ్య**





**మహేశ్వరం, డిసెంబర్ 04, (ప్రజా జ్యోతి)**సర్పంచ్ అభ్యర్థి ఎంపిక గెలుపు బాధ్యత స్థానిక నాయకత్వానిదే అని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. కందుకూరు మండలంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల అభిప్రాయ సేకరణను చేపట్టారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఉదయం మీరా?న్ పేటకు చేరుకుని తొలుత శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు, మహిళలు, కాంగ్రెస్ నాయకులతో కలిసి అభ్యర్థి ఎంపికపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. కాంగ్రెస్ నిలబెట్టిన మహిళా అభ్యర్థిని భారీ మేజార్టీతో గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని కె ఎల్ ఆర్ కోరారు. ఈకార్యక్రమంలో కందుకూరు మండల నాయకులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని రోగిని ఆశ్రమానికి చేర్చిన వనస్థలిపురం పోలీసులు



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 04(ప్రజాజ్యోతి)** మతిస్థిమితం లేని ఓ వ్యక్తి వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో తిరుగుతుండడాన్ని గమనించిన వనస్థలిపురం పోలీసులు ఆ మానసిక రోగిని అబ్దుల్లాపూర్మెట్ లోని ఆలేటి ఆశ్రమాల్లో చేర్చినట్లు వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ గిరీష్ కుమార్ తెలిపారు. ఇతని వివరాలు ఎవరికైనా తెలిస్తే 8712662637, 8712662279, 8712662300 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న ప్రవీణ్ కుమార్ గౌడ్

**-సర్పంచ్ గా గెలిపిస్తే మీకు అండగా ఉంటా**

**-సర్పంచ్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ గౌడ్**



**తాండూరు డిసెంబర్ 4 ప్రజా జ్యోతి:-** తాండూర్ మండలం చెన్గెస్ పూర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేసిన వై ప్రవీణ్ కుమార్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో దూసుకు ఎ ోతున్నట్లు కనిపిస్తుంది. గురువారం రోజు గ్రామంలో పలువురు కార్యకర్తలతో కలిసి ఇంట ింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వై ప్రవీణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తనను గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే ఇప్పుడు ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉంటానని చెప్పారు. ఎన్నికల అధికారులు తనకు ఉంగరం గుర్తు కేటాయించారని చెప్పారు. సర్పంచిగా గెలిపించిన తదుపరి గ్రామంలో మీతోనే ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు వచ్చే విధంగా కృషి చేస్తానని చెప్పారు. అలాగే గ్రామాన్ని కూడ అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. తనను మీ బిడ్డగా అన్నగా, ఓ తమ్ముడిగా ఆదరించండి మీకు అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ గౌడ్ గ్రామస్తులు మహిళలు ఉన్నారు.

# ఐక్యమత్యంతో పనిచేసి సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి

**-గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం**

**-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**





**తలకొండపల్లి,డిసెంబరు 04 (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాయకులకు,కార్యకర్తలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. తలకొండపల్లి మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అవాంచ నరసింహా రెడ్డికి,ఖానాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డి.శ్రీనివాస్‌లకు గురువారం ఎమ్మెల్యే మద్దతు తెలిపారు. సర్పంచ్ అభ్యర్థులు ఇతరేతర ప్రదేశాలలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై సర్పంచ్ అభ్యర్థులకు దిశానిర్దేశం చేసారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రెండేళ్లలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని,పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నదని ఆయన అన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదిస్తే భవిష్యత్‌లో మరిన్ని అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని అన్నారు. గ్రామాలన్ని అభివృద్ధి బాటలో నడవాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను ఎమ్మెల్యే కోరారు. సర్పంచ్ అభ్యర్థులు,నాయకులు,కార్యకర్తలు ఎలాంటి విద్వేశాలకు వెల్లోద్దని సూచించారు. గ్రామాల అభివృద్ధి నా బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు. ఖానాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రెండు వార్డు సభ్యులు ఏకగ్రీవం కావడంతో వారిని ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోల్యూషన్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్,కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి దోమ మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసిరెడ్డి వెంకట్ రెడ్డి,ఖానాపూర్ మాజీ సర్పంచ్ వెంకట్రామ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్‌షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్లు అంజయ్య గుప్త,అజీమ్,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,సీనియర్ నాయకులు డిగ్రీ కృష్ణ,విజేందర్ రెడ్డి,శివాజీ,శంకర్ నాయక్,పాండు,శేఖర్,యాదగిరి,గణేష్,నరేష్ తదితరులు ఉన్నారు.

# వికారాబాద్ ఎస్పీ కార్యాలయంలో వారంలో రెండు రోజులు 'ప్రజావాణి' కార్యక్రమం

**- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 04(ప్రజా జ్యోతి):** జిల్లా ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే వారంలో అన్ని రోజులలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా కలవవచ్చు, ఫిర్యాదు చేయవచ్చు. పెండింగ్‌లో ఉన్న అడ్వార్స్ పిటిషన్లను పరిష్కరించడంపై జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా దృష్టిసారించినారు. కావున పెండింగ్, అడ్వార్స్ ఫిర్యాదు దారులు ప్రత్యేకంగా కలవడానికి, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ వారానికి రెండు రోజులు ప్రతి మంగళవారం, గురువారం నాడు ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంట వరకు "ప్రజావాణి" కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ రెండు రోజుల్లో పెండింగ్, అడ్వార్స్ , ఇతర ఏమైనా ఫిర్యాదులు ఉన్న , ఫిర్యాదు దారులు తమ సమస్యలను నేరుగా ఎస్పీ దృష్టికి తీసుకురావచ్చు అని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది. ఈ అద్భుత అవకాశాన్ని వికారాబాద్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి సంకోచం లేకుండా, ధైర్యంగా తమ సమస్యలను విన్నవించుకోవాలని ఎస్పీ జిల్లా ప్రజలకు సూచించారు.

# సైబర్ నేరాల నియంత్రణకు ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్.

**-ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రఘురాములు.**



**ధారూర్ డిసెంబర్ 04(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర గౌరవ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు తెలంగాణ సైబర్ సేఫ్టీ బ్యూరో చేపట్టిన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" అవగాహన కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సూచనల మేరకు ధా రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి హెచ్. రఘురాములు గురువారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు సైబర్ నేరాలు ఆన్‌లైన్ మోసాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి హెచ్. రఘురాములు. మాట్లాడుతూ.... విద్యార్థులు యువత సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రతలు వివరించారు. ముఖ్యంగా సైబర్ మోసం జరిగిన వెంటనే అప్రమత్తమై నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930కు కాల్ చేయడం సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయడం యొక్క ప్రాముఖ్యత నిధులను నిలిపివేసేందుకు ఉపకరించే గోల్డెన్ అవర్ మరియు పిఓ హెచ్. గురించి వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ముగింపులో సైబర్ నేరాలపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటామని, ఎటువంటి మోసాలకు గురికాబోమని విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ధారూర్ ఎస్ఐ రాఘవేందర్. మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి. పాఠశాల ఉపాధ్యాయులు, విధ్యార్థులు పోలీస్ సిబ్బంది మాజీ ఉప సర్పంచ్ యునుస్ బుజ్జయ్య గౌడ్. బాబాఖాన్. తదితరులు పాల్గొన్నారు.

